# వాస్తవాలు తెలుసుకోండి

## ప్రియమైన పెట్టుబడిదారులకు,

గత కొన్నేళ్ళుగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) వారు, మీకు మరింత దగ్గరయ్యేందుకు, దాదాపు దేశంలోని ప్రతిభాగంనుండీ సెక్యురిటీలలోఆన్- లైన్ ట్రేడింగ్ సదుపాయాన్ని విస్తరింపజేశారు. పెట్టుబడిదారుల ఆవసరాల రక్షణ దృష్ట్యా, మా అనుభవాన్ని బట్టి, మీరు అనుసరించవలసిన కొన్ని మంచి పద్ధతులను మీతో మేము పంచుకోవాలనుకుంటున్నాము. మీ ఇబ్బందులని తగ్గించేందుకు మరియు ఎక్స్ఛేంజ్‌లో చేసిన లావాదేవీలకు ఎన్ఎస్ఇ వారిచే అందించబడుతున్న పెట్టుబడిదార్ల రక్షణా నిధి కింద రక్షణనిచ్చేందుకు, ఈ మార్గదర్శక సూత్రాలు పనికి వస్తాయి.

## ఎన్ఎస్ఇపై ట్రేడ్ చేసేందుకు మార్గదర్శక సూత్రాలు

సెబీలో రిజిస్టర్ చెయ్యబడిన ఎన్ఎస్ఇ బ్రోకర్లు లేదా వారి అనుయాయులైన సెబీలో రిజిస్టర్ చెయ్యబడిన సబ్ బ్రోకర్ల ద్వారా మాత్రమే సెక్యురిటీల అమ్మకాలు లేదు కొనుగోళ్ళు చెయ్యండి. సెబీలో రిజిస్టర్ చెయ్యబడిన ఎన్ఎస్ఇ బ్రోకర్లు మరియు వారి సబ్ బ్రోకర్లు అందరు, తమ సెబీ రిజిస్ట్రేషను సర్టిఫికేట్‌ని, తమ రిజిస్టర్డ్ ఆఫీసు, తమ సెబీ రిజిస్ట్రేషను పేరు మొదలైనవాటితో తాము ట్రేడింగ్ సదుపాయాన్ని విస్తరింపజేస్తున్న ప్రతి చోటా ప్రదర్శించాలి. ఎవరైనా తాము ఎన్ఎస్ఇ బ్రోకర్లమని చెప్పుకునే వాళ్ళని మీరు కలుసుకుంటే, ఆ వివరాలని గమనించండి.



"మీ క్లయింట్ గురించి తెలుసుకోండి "అన్న ఫారంలో అన్ని వివరాలను నింపారని నిర్ధారించుకోండి, తర్వాత "క్లయింట్-బ్రోకర్ ఒప్పందం"పై సంతకం చెయ్యండి.



మీరు షేర్లని కొనేందుకుగాని, అమ్మేందుకు గాని, ఆర్డరు ఇచ్చినప్పుడు, ఒక అద్వితీయమైన ఆర్డరు నంబరు సృష్టించబడుతుంది. అది ట్రేడ్‌గా పరిణమించినప్పుడు, ప్రతి ట్రేడ్‌కీ ఒక అద్వితీయమైన ట్రేడ్ నంబరు సృష్టించబడుతుంది. కాంట్రాక్టు నోట్సులో ఈ నంబర్లు తప్పక ఉండాలని నిర్ధారించుకోండి. దయచేసి ఆ నంబర్లని జగ్రత్తగా గమనించండి.



లావాదేవీ (ట్రాన్సాక్షన్) జరిగిన ఒక పని రోజులోగా, మీ బ్రోకరు నుండ మీకు కాంట్రాక్టు నోట్ లభించాలని నిర్ధారించుకోండి.

ఈ లావాదేవీలోని నిజాయితీని పరీక్షించేందుకు, ఎన్ఎస్ఇ వెబ్‌సైట్‌పై లాగిన్ చెయ్యండి, తర్వాత ఈ కింది యుఆర్ఎల్ వద్ద ఎన్ఎస్ఇ వారిచే సమకూర్చబడిన ట్రేడ్ వెరిఫికేషన్ సదుపాయం వద్దకు వెళ్ళండి: www.nseindia.com/content/equities/eq_trdverify.htm

అక్కడ మీ బ్రోకరు మీకిచ్చిన కాంట్రాక్టు నోట్‌లో ఉన్న సముచితమైన సమాచారం నింపండి. ఈ సదుపాయం అన్ని నిజాయితీ గల లావాదేవీలనీ నిర్ధారిస్తుంది. ఇంకా ట్రేడ్ చేసిన తేదీనుండి 5 రోజులవరకు లభ్యమౌతుంది.



మీ బాధ్యతలను తీర్చుకునేందుకై, మీ బ్రోకరుకు షేర్లని (డెలివర్) ఇస్తున్నప్పుడు, మీ బ్రోకర్ యొక్క నిర్ణీత ఎకౌంటుకి మాత్రమే మీ డెలివరీ ఇన్స్ట్రక్షన్లు (నిర్దేశనలు) ఇవ్వాలని నిర్ధారించుకోండి. మీ కొనుగోలు బాధ్యతలోని భాగంగా, మీరు కనక మీ బ్రోకరుకి డబ్బు చెల్లించాలంటే, ఆ చెల్లింపులని మీ స్వంత బ్యాంక్ ఎకౌంటు నుండి మాత్రమే, ఎకౌంటు పేయీ చెక్కురూపేణా, సదరు బ్రోకరు పని చేసే చోట ప్రదర్శించబడిన సెబీ రెజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కాంట్రాక్టు నోట్‌పై ఉన్న మీ బ్రోకరు పేరుపై ఇవ్వండి.



రొక్కం రూపంలో పేమెంట్లు చెయ్యకండి. ఎంచేతంటే, దానికి ఏ ఆడిట్ పరిశీలన ఉండకపోవచ్చు. ఏది ఏమైనా, రూ. 20,000/-కు మించిన మొత్తాలను మీరు చెక్కు రూపంలోనే చెల్లించాలి.

మీరు చేసిన లావాదేవీలకు మీ బ్రోకరు నుండి మీ పేమెంట్లు/ డెలివరీలు, ఆ పేమెంట్ తేదీనుండి ఒక పని రోజులోగా అందేలా నిర్ధారించుకోండి.

మీరు మీ మీ బ్రోకరు నుండి మీ నిధులకై, స్టేట్‌మెంట్ ఆఫ్ ఎకౌంట్లను కనీసం 6 నెలలకి ఒకసారైనా, అంతకంటే తరచుగా కాకపోయినా, పొందుతూ వుండాలని నిర్ధారించుకోండి. కానీ గుర్తుంచుకోండి, మీరు మీ ఎకౌంట్లను తక్షణమే పునః పరిశీలన చేసుకుని, రికన్సైల్ చేసుకోవాలి. మీరు గుర్తుంచుకోవలసినదేమిటంటే, మీరు మీ పేరున లావాదేవీలు జరిపి, మీ కుటుంబ సభ్యుల/ స్నేహితుల బ్యాంకు ఎకౌంట్ల నుండి మాత్రం

చెక్కులు ఇవ్వకండి. అలాగే, డీమాట్ డెలివరీ ఇన్స్ట్రక్షన్ స్లిప్, మీ డీమాట్ ఎకౌంటునుండే ఇవ్వాలికాని, మరే ఇతర కుటుంబ సభ్యులు మొదలైనవారివి కాదు.



కాంట్రాక్టు నోట్ మొదలైనవాటిలో ఏవైనా తేడాలుంటే, వెంటనే, వాటిని లిఖితరూపంగా, మీ బ్రోకరు సమక్షానికి తీసుకురండి (దీన్ని మీ బ్రోకరు స్వీకరించానన్న ఆమోదం కావాలి). తర్వాత అవి వెంటనే సరిదిద్ద బడ్డాయని నిర్ధారించుకోండి.

మీ బ్రోకరు మీ ఫిర్యాదుని ఒక సమంజసమైన సమయంలో కనక (అంటే ఉదాహరణకి 15 రోజుల్లోగా) పరిష్కరించకపోతే, దాన్ని ఎక్స్ఛేంజ్ యొక్క ఇన్వెస్టర్ గ్రీవెన్స్ సెల్ సముఖానికి తీసుకురండి. మీరు ఎన్ఎస్‌సి వెబ్‌సైట్ www.nseindia.com పై లాగ్ ఆన్ చేసి, దాని యుఆర్ ఎల్ www.nseindia.com/content/assist/asst_invcentre.htm నుండి ఈ ఫిర్యాదుకు సంబంధించిన పత్రాన్ని (ఫార్మాట్‌ని) పొంది, ఎన్ఎస్ఇ కి దీన్ని ఎలా నివేదించాలీ అన్నది తెలుసుకోండి.





ఎక్స్ఛేంజ్ యొక్క ఇన్వెస్టర్ గ్రీవెన్స్ సెల్‌కి ఓ ఫిర్యాదుని అర్జీ పెట్టుకునేటప్పుడు, మీ కంప్లెయింట్‌తో సహా, కాంట్రాక్టు నోట్లు, పేమెంట్లు/ షేర్ల డెలివరీ మొ. వాటికి ఋజువు వీటన్నిటివీ కాపీలు ఇవ్వాలని నిర్ధారించుకోండి. తగినంత డాక్యుమెంటేషన్ కనక లేకపోతే, మీ ఫిర్యాదుల పరిష్కారం కఠినమౌతుందని గుర్తుంచుకోండి.

*ఈ మార్గదర్శకాలు మీ ప్రయోజనానికై ఇవ్వబడ్డాయి.*
*ఈ కరపత్రపు కాపీ మీ రెఫరెన్సుకై ఉంచుకోవాలని నిర్ధారించుకోండి.*


**నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా**
"ఎక్స్ఛేంజ్ ప్లాజా" బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూ), ముంబయి 400 051
టెలి: 022-2659 8100- 8114, ఫ్యాక్స్: 022-2659 8120. ఈ-మెయిల్: cc_nse@nse.co.in

దయచేసి మా వెబ్‌సైట్ www.nseindia.com ని సందర్శించండి. ఎన్ఎస్ఇ వారి ద్వారా జనహితంకోరి జారీ చేయబడింది.

A B and U-gf